# ఉపసంహారం

# ఉపసంహారం

దక్షిణ భారతదేశ చరిత్రలో విజయనగర రాజుల కాలం విశిష్టమైంది. ఆంధ్రదేశ మత సంస్కృతిని పరిరక్షించిన చక్రవర్తులలో ఎన్నదగినవారు క్రీ.శ 1323 ప్రాంతంలో ఢిల్లీ సుల్తాన్ మహమ్మద్ బిన్ తుగ్లక్ ఓరుగల్లును ఆక్రమించటంతో ఆంధ్రుల కాకతీయ సామ్రాజ్యం అస్తమించింది. ఆత్మాభిమానులైన హరిహర, బుక్కరాయలు పరమతస్థుల పాలనలో కాలం గడపలేక ఓరుగల్లు వదలి కంపిలి చేరారు. అనెగొంది పాలకుడైన జంబుకేశ్వరుణ్ణి ఆశ్రయించారు. 1327వ సంవత్సరానికల్లా కంపిలితో బాటు మైసూర్ రాజ్యం సైతం మహమ్మదీయుల ఏలుబడిలోకి వెళ్ళింది. భారతదేశంపై ముస్లిం ఆధిపత్యం సాధించబడింది. వారి పాలన కాలంలో హిందూ మతం అనాదరణకు గురైంది. మత సంస్కృతి విషయాలన్నీ సహించలేని కన్నడిగులు, కాకతీయ రాజ్యపు తెలుగు ప్రజలలో ప్రతీకార జ్వాలలు చెలరేగాయి. శామహత్తర

యత్నానికి హరిహర బుక్కరాయలు నాయకత్వం వహించారు. కాపయ నాయకుడు, ముసునూరి వీరుడు పాలనను ధిక్కరించి స్వతంత్ర రాజ్యస్థాపనకు పూనుకోవటంతో హరిహరబుక్కరాయలు 1326 న విజయనగర స్థాపనకు శ్రీకారం చుట్టారు. విజయ నగర స్థాపనతో దక్షిణ భారతదేశ చరిత్రలో ఒక నూతన యుగం ప్రారంభమైంది. ఆంధ్రజాతి సంస్కృతి పరిరక్షణను పేరెన్నికన్న శాతవాహనుల, కాకతీయుల కాలం నాటి ఆంధ్రవైభవాన్ని పునః-ప్రతిష్ఠించాలన్న తమ లక్ష్యాన్ని నెరవేర్చుకున్నారు. హిందూ స్వాతంత్ర్య పతాక నెత్తిన విజయనగర పాలకులు రెండున్నర శతాబ్దాల కాలం దక్షిణ భారతదేశంలోకి ముస్లిం ప్రభుత్వ పాలకుల కాలు మోపనివ్వలేదు. వీరి ప్రయత్నానికి రాజనీతిజ్ఞుడు, ధార్మికుడు, తాత్వికుడు, విద్యారణ్య స్వాముల అండదండలు లేకపోలేదు. ఆ కాలంలో హిందూ మత పారమార్థిక వహ్ని చల్లారకుండా కాపాడడానికే ప్రయత్నించిన వారిలో ఎన్నదగిన వాడు.

విజయ నగర రాజుల పాలన కాలంలో ప్రారంభ దశను వివరించే కావ్యం శ్రీమదాంధ్రాభ్యుదయమైతే, విజయనగర పాలకులలో అగ్రగామి, తెలుగువల్లభుడుగా విఖ్యాతి గాంచిన శ్రీకృష్ణదేవరాయల కాలం నాటి సామాజిక, సాహిత్య స్థితి-గతుల విశ్వరూపాన్ని వెల్లడించే కావ్యం శ్రీకృష్ణభారతం. భారతపుర సుబ్రహ్మణ్య శర్మ కలం నుంచి వెలువడ్డ శ్రీమదాంధ్రాభ్యుదయం, శ్రీకృష్ణభారతం, విజయనగర కాలం నాటి సామాజిక స్వరూపాన్ని వివరించే సాహిత్య చారిత్రక కావ్యాలు. 1930 వ సంవత్సరమున కాదాల వెంకట-సుబ్బారాయ, రామరాజు గద్దె శివయోగానంద రాయ గార్లు భారతి పత్రికలో హంపిక్షేత్రం పేరిట సంవత్సర కాలంపాటు విజయనగర రాజుల కాలం నాటి చారిత్రక సంఘటనలను ఇతివృత్తంగా తీసుకొని పద్యాలు రాశారు. సాహితీపాఠకులకు చారిత్రక విషయాలను తెలిపే ప్రయత్నంలో ఈ కృషి జరిగింది. ఇలాంటి ప్రయత్నం తాను చేయాలనే భావన సుబ్రహ్మణ్యశర్మలో కలిగి ఉండవచ్చు. అందులో భాగంగానే ఈ కావ్యాలు వెలువడి ఉంటాయి. తెలుగు సాహిత్యంలో

చారిత్రక కావ్యాల రచన అంతంత మాత్రమే. కారణం చారిత్రక కావ్య నిర్మాణంలో ఉన్న ఇబ్బందులే. చారిత్రక కావ్యాల సృష్టికి మూలం చరిత్ర. శిల్పికి శిల ఎలా అవసరమో, చారిత్రక కావ్యాల నిర్మాణంకు చరిత్ర అంత అవసరం. ఎందుకంటే సాహిత్య చరిత్రకాల ప్రయోజనం సాహితీ పాఠకులకు చరిత్రను తెలపడమే. ఈ మహత్తర ప్రయోజనాన్ని ఆవిష్కరించే శ్రీమదాంధ్రాభ్యుదయం, శ్రీకృష్ణభారతంలోని విలువలను ఆంధ్ర పాఠకులకు అందించే భాగంలోనే నా పరిశోధన కొనసాగింది. మొదటి ప్రకరణంలో భూతపురి సుబ్రహ్మణ్యశర్మ జీవిత విశేషాలు. రెండవ ప్రకరణంలో శ్రీమదాంధ్రాభ్యుదయం, శ్రీకృష్ణభారతంలోని ఇతివృత్త పరిచయం, మూడవ ప్రకరణంలో ఆ కావ్యాల్లోని పాత్ర పరిచయం చెయ్యడం జరిగింది. నాల్గవ ప్రకరణంలో విజయనగర రాజుల కాలం నాటి సామాజిక స్థితిగతులు విశ్లేషించడం జరిగింది. అయిదవ ప్రకరణంలో శ్రీమదాంధ్రాభ్యుదయం, శ్రీకృష్ణ భారతంలోని యుద్ధవర్ణనలు ప్రస్తావించడం జరిగింది. ఆధునిక కాలంలో పద్యం పట్ల పెదవి విరుపు, ప్రయత్నం కొనసాగు-తున్న కాలంలో పద్యం పట్ల పాఠకుల్లో అభిరుచిని

పెంచడానికి కృషి చేసిన భూతపురి సుబ్రహ్మణ్యశర్మ
కృషి అభినందనీయం. భూతపురి సుబ్రహ్మణ్యశర్మ,
శ్రీమదాంధ్రాభ్యుదయం, శ్రీకృష్ణ భారతమే కాకుండా
పదికి పైగా ఆధ్యాత్మిక రచనలు రచింపబడ్డాయి. వీటిపై
కూడా పరిశోధన చేస్తే బాగుంటుంది. ఆ రచనలపై
పరిశోధన చేయడం వల్ల కృతి కర్త చెప్పిన విషయాలను
వెలుగులోకి తెచ్చే అవకాశముంది. ఆ రచనలలో
దాగున్న విలువల్ని పదిమందికి పంచే ప్రయత్నం చేసిన
వాళ్ళమవుతాం.

శ్రీమదాంధ్రాభ్యుదయము,
శ్రీకృష్ణ భారతము. గ్రంథాలపై నేను చేసిన పరిశోధనను
ఆంధ్ర పాఠకులు ఆదరిస్తే నా పరిశోధన లక్ష్యం నెరవేరినట్లే.